# నవభూమి

జిల్లా అనుబంధం

06 అక్టోబర్,2024 ఆదివారం పేజిలు:11

www.epaper.navabhoomi.in




# అభివృద్ధికి ఆమడ దూరంలో అడవి బిడ్డలు

## ❑ భారీ ఎన్‌కౌంటర్‌తో కలకలం







**చర్ల అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ, చత్తీస్గడ్, ఒరిస్సా పోలీసులు అనుకున్న పథకం ప్రకారమే ఆపరేషన్ గ్రీన్ హంట్ నిర్వహిస్తున్నారా? కొంతమేర ఆదివాసీలలో భయాందోళనకరంగా వారి గుండెలో గుబులు పుడుతుందా, 9 నెలలుగా ఆపరేషన్ పహార్ సేవ్, బస్తర్ ఆపరేషన్ కగార్, ఆపరేషన్ గ్రీన్ హంట్ తో పోలీసులదే పై చేయగా నిలుస్తుందా? ఈ విజయం వెనక అమిత్ షా ఉన్నారా?! కేంద్ర బలగాలతో జల్లడ పట్టడానికి కారణం అభివృద్ధినా? లేదా మావోయిస్టులు చెబుతున్న విలువైన ఖనిజ సంపద కోసమా! ఎందుకీ అనుమానం, ఎంతకాలం ఈ పోరాటం, ఎందుకు ఈ హత్యలు, ఎవరికోసం ఈ పోరాటాలు, మావోయిస్టులు ఆదివాసీలను అడ్డుపెట్టుకొని పూర్తిగా అభివృద్ధి వద్దనుకుంటున్నారా? ఇంకా ఏం సాధిద్దామని? భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి భారతదేశంలో 78 ఏళ్ళు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఆదివాసి గిరిజన ప్రజలు బతుకుతున్నారంటే ఎంత సిగ్గుచేటు. ప్రపంచ దేశాలతో భారత్ అభివృద్ధిలో ముందుగా పోటీపడి దూసుకుపోతున్న వేళ ఇటువంటి అనుమానస్పదమైన ఘటనలు చోటు చేసుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే గత ఆరు నెలల కాలం నుండి తెలంగాణ, చత్తీస్గడ్, దండకారణ్యం లో పూర్తిగా మావోయిస్టుల ఆధీనంలో ఉన్న అబూజ్మాడ్, నారాయణపూర్, దంతేవాడ, బస్టర్ జోన్లలో మావోయిస్టులకు ఎదురుదాడి ప్రాణ నష్టం తప్పడం లేదా? ఎందుకిలా జరుగుతుంది. పోలీసులు అభివృద్ధి పేరుతో ముందుకు వెళుతుంటే మావోయిస్టులు ఆదివాసీలను అడ్డుపెట్టుకొని అడ్డుకోవాలని దేని గురించి చూస్తున్నారని స్థానిక వర్గాలు చెందిన నాయకులు గుసగుసలాడుతున్నారు. ఇన్ని ప్రాణాలు పోతుంటే మావోయిస్టులు చర్చలకు ఎందుకు రావడం లేదు. ఇటు తెలంగాణ, ఆంధ్ర, అటు చతిస్గడ్, మహారాష్ట్ర ఆపరేషన్ ఆకర్ష భాగంగా మావోయిస్టులు లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలవాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచించినప్పటికీ మావోయిస్టుల తీరు మార్చుకోకపోవడం దేనికి సంకేతం అని కొందరు ఆదివాసి వ్యతిరేక సంఘ నాయకులు అంటున్నారు. మరి ఒక్క దండకారణ్యానికి నక్సల్స్ అంకితమా, లేదా దేశమంతా ప్రభావితం చూపుతోందా? ఇలా అయితే దేశం ఏ తోవలో ముందుకు సాగుతుందని, ప్రపంచ దేశాలతో పోటీపడుతున్న మన భారతదేశం ఒకపక్క టెర్రరిస్టులతో, మరోపక్క తీవ్రవాదులతో మరోపక్క చైనా దేశాలతో తదితర యాంటీ టెర్రరిస్టుల చేతిలో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే టెన్షన్ వాతావరణంలో నిషేధిత మావోయిస్టులు అమాయకపు ప్రజలను పోలీసులను ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకోవడం ముందంజలో ఉండి నడిపిస్తున్న నాయకులకు ఇది కరెక్టేనా అని దంతేవాడ జిల్లా ఎస్పీ తెలిపారు. తెలంగాణ చత్తీస్గడ్ ఒరిస్సా మహారాష్ట్ర అడవుల్లో ఈ తొమ్మిది నెలల కాలంలో ఇంత భారీ స్థాయిలో కౌంటర్ ఎన్నడూ జరగలేదని, ఈ ఎన్ కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కుల సంఘాలు, పౌర హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి



## రోజుకు 2లక్షల 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి

❑ ఓపెన్ కాస్ట్ లో ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలి

❑ రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి

❑ అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లకు సింగరేణి సిఎండీ బలరామ్ ఆదేశం



**కొత్తగూడెం అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కోసం ఇకపై రోజుకు కనీసం రెండు లక్షల పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా జరపాలని, 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా పెద్ద ఎత్తున నిలువ ఉన్న నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని ఆదేశించారు. తద్వారా నిర్దేశిత ఓవర్ బర్డన్ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం


సాధ్యమవుతుందన్నారు. అన్ని ఏరియాల జీఎం లు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, వినియోగదారుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనాలని సూచించారు. ఈ ఏడాది ప్రారంభం కావాల్సిన నైనీ బొగ్గు బ్లాక్, వీకే ఓపెన్ కాస్ట్, రొంపేడు ఓపెన్ కాస్ట్, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంభందించి ప్రాథమిక అటవీ పర్యావరణ అనుమతులను సాధించటం జరిగిందని కనుక గనుల ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు ప్రతీ ఏరియా సాధించిన ఉత్పత్తి లక్ష్యాలను సమీక్షించారు. ఇప్పటికే అర్థ సంవత్సరం పూర్తయిన సందర్భంగా మిగిలిన తెరిపి కాలంలో ఇచ్చిన లక్ష్యాలను దాటి ఉత్పత్తులు సాధించాలన్నారు. ఏరియా జనరల్ మేనేజర్లు సూచించిన కొన్ని సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, జనరల్ మేనేజర్ సి.పి.పి.పి.రవికుమార్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# మృతుల్లో 13 మంది మహిళలే

వరంగల్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ అడవులు ఇక తమకు ఎంతమాత్రం సురక్షితం కాదని మావోయిస్టులు భావిస్తున్నారా? ఇరవై ఏళ్లుగా దండకారణ్యం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మావోయిస్టులు అక్కడే ఉంటే క్యాడర్‌ను మరింతగా నష్టపోతామనే అంచనానికొచ్చేశారా? ప్రస్తుతం వారు తెలంగాణ వైపు చూస్తున్నారా? కొన్నాళ్లుగా దండకారణ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టడం.. పలు విభాగాలకు చెందిన కేంద్ర బలగాలతో విరామం లేకుండా కూంబింగ్ నిర్వహిస్తుండటం.. తరచూ భారీ ఎన్‌కౌంటర్లు జరుగుతుండటం.. పెద్ద ఎత్తున ఉద్యమకారులను కోల్పోతుండటంతో మావోయిస్టులు పునరాలోచనలో పడ్డట్టు సమాచారం.

అప్పటి సీపీఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్ నక్సల్స్ గ్రూపు తన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో దేశంలో బలమైన నక్సల్స్ ఉద్యమాన్ని నడుపుతున్న మరో రెండు విప్లవ సంఘాలైన మావోయిస్టు, కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీ), సీపీఐ (ఎంఎల్) నక్సల్బరీ గ్రూపులతో విలీనమై సెప్టెంబరు 21, 2004లో సీపీఐ (మావోయిస్టు)గా ఏర్పడింది. ఉమ్మడి ఏపీలో బలమైన శక్తిగా ఉన్న పీపుల్స్‌వార్ మావోయిస్టు పార్టీగా మారటంతో అప్పటి వైఎస ప్రభుత్వం నక్సలైట్లపై ఉక్కుపాదం మోపింది. ఫలితంగా అప్పట్లోనే మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు మకాం మార్చారు. ఈ క్రమంలో సెప్టెంబరు 21వ తేదీ నుంచి అక్టోబరు 30వ తేదీ వరకు 20 ఏళ్ల వార్షికోత్సవాలను మావోయిస్టులు జరుపుకొంటున్న నేపథ్యంలో శుక్రవారం ఆ పార్టీకి అత్యంత భారీ ఎదురుదెబ్బ తగిలింది.

నారాయణ్‌పూర్‌- దంతేవాడ అడవుల్లో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఇది మావోయిస్టు పార్టీకి ఆవిర్భావ ఉత్సవాల వేళ భారీ షాక్‌గా భావిస్తున్నారు. ఇటీవల పలు ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు పార్టీ పెద్ద సంఖ్యలో కేడర్‌ను



కోల్పోయింది. కారణం.. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చాక ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా పలు ఆపరేషన్లు మొదలు పెట్టారు. వీటిలో ప్రధానంగా ఆపరేషన్ ప్రహార్, ఆపరేషన్ కగార్‌లతో కేంద్ర బలగాలు దండకారణ్యంలో మావోయిస్టులపై విరుచుకుపడుతున్నాయి. 2024 జనవరి నుంచి జూలై వరకే పోలీసు దాడుల్లో 171 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

## నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కందాల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 05-** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పురుసత్తాయిగూడెం గ్రామ నివాసి నూకల నరేష్ రెడ్డి అకాల మరణం పొందడంతో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శనివారం పురుసత్తాయిగూడెం వెళ్లి నరేష్ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు

## పశువుల అక్రమ రవాణాదారులపై కేసు నమోదు




**టేకులపల్లి అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి :** పశువుల అక్రమ రవాణా చేస్తున్న 4గురిపై కేసు నమోదు చేసినట్టు టేకులపల్లి ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో బొలెరో వాహనంలో 8ఆవు పెయ్యలను అక్రమంగా తరలిస్తున్న బేతంపూడికి చెందిన శ్యామ్, నరేష్, ఖాసీం (పాల్వంచ ), మోబిన్ (ఎల్లందు ) లపై కేసు నమోదు చేసి, పట్టుబడిన పెయ్యలను పాల్వంచ గోశాలకి పంపించడం జరిగిందని ఎఎస్ తెలిపారు

## ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోండి

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 5:** ఉద్యోగ అవకాశం కల్పించి తమన ఆదుకోవాలని 55 నుండి 61 సంవత్సరాల వయసు గల వీఆర్ఏలు శనివారం ఆర్డీవోకు వినపడటం అందజేశారు. గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటులో భాగంగా ఇచ్చిన 81, 85, 98 జీవో కారణంగా 55 నుండి 61 సంవత్సరాల వయసు గల వీఆర్ఏలు రోడ్డును పడ్డారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది వీఆర్ఏలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఉపాధి కోల్పోయిన వీఆర్ఏలను ఆదుకొని తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తక్కువ జీతంతో ఎక్కువ కాలం పని చేసి ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని ప్రభుత్వం వెంటనే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. తక్కువ వేతనానికి పనిచేశామని ఉద్యోగం కోల్పోవడం వల్ల నిరాశలమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 55 నుండి 61 సంవత్సరాల వయసుతో ఉద్యోగం కోల్పోయిన వీఆర్ఏలు. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తలపై అట్రాసిటీ కేసులను ఉపసంహరించుకోవాలి

■ జిల్లా ఎస్పీకి విన్నవించిన మాజీ ఎమ్మెల్యే రేగా

**మణుగూరు అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై స్థానిక కాంగ్రెస్ నేతలతో బలవంతంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. వారు పెట్టిన అక్రమ కేసులకు మా కార్యకర్తలు గాని, నాయకులు గాని భయపడే ప్రసక్తి లేదని వారికి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. తక్షణమే అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ నేతలపై పెట్టిన కేసులను ఉపసంహరించు కోవాలని జిల్లా ఎస్పీ ని కోరారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులపై గాని, వారి కార్యకర్తలపై గాని ఎలాంటి కేసులు కానీ, వేధింపులు గాని గురి చేయలేదని అన్నారు. జిల్లా ఎస్పీ స్పందించి, తక్షణమే తప్పుడు కేసులను పెట్టిన వారిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ స్పందిస్తూ పెట్టిన కేసులపై విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ సమావేశంలో మణుగూరు మండల మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, మణుగూరు మాజీ మండల



పట్టణ, అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మణుగూరు మండల సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోరే భాస్కర్ రావు, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, కుంట లక్ష్మణ్, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, దర్శనాల శ్రీనివాస్, నూకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్,హరీష్ రావు వారి పద్ధతి మార్చుకోవాలి

■ బిఆర్ఎస్ అధికారంలో ఉండగా చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది..
■ కేటీఆర్, హరీష్ రావుపై మండిపడ్డ
■ కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శ్రీరామకృష్ణ

**తిరుమలయపాలెం నవభూమి అక్టోబర్ 5-** ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ నెరవేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేకనే కేటీఆర్, హరీష్ రావు విమర్శలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ మాటలకే పరిమిత మైందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదనే ప్రజలు ఇంటికి పంపించారని ఆయన తెలిపారు. పది సంవత్సరాల్లో రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని ఆయన పేర్కొన్నారు. ముప్పై వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పరీక్షలు పెట్టి చేతులెత్తేసారని ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ముప్పై వేల మందికి నియామక పత్రాలు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళు కట్టిస్తామని ఒక్క ఇల్లు కట్టించలేదని ఇందిరమ్మ ఇళ్ళు కట్టించేందుకు తమ ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. మీరు అధికారంలో



ఉన్నప్పుడు చెరువులు, కాలువలు, ఆక్రమించినవి కూలగొడతా అని ప్రగల్భాలు పలికారని మీరు చేయలేని పనిని మేము చేసి చూపిస్తున్నామని ఆయన చెప్పారు. మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని చైర్మన్ ను ఏర్పాటు చేసి వెనక్కు తగ్గితే పనిని మేము చేయబోతున్నామని ఆయన అన్నారు. ఉద్యోగులకు మొదటి తారీకు నే జీతాలు ఇవ్వడం తో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం తమదని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రబుత్వ హయాంలో రైతు బంధు పేరుతో 25 వేల కోట్లు దుర్వినియోగం చేశారని మేము వాటిని సరిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రైతులు పండించిన సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని రాయల నాగేశ్వరరావు తెలిపారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ని విమర్శించే అర్హత కేటీఆర్, హరీష్ రావుకు లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా వారు తమ పద్ధతి మార్చుకోవాలని చావా శివరామకృష్ణ హితవు పలికారు..

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

■ విద్యుత్ షాక్‌తో రైతు ప్రసాద్ మృతి.
■ సబ్ స్టేషన్ వద్ద మృతుడు కుటుంబ ఆందోళన



**చింతకాని, నవభూమి, అక్టోబర్ 5:** విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన గూని ప్రసాద్ 57 అనే రైతు శనివారం తన వరి పొలంలో పురుగుల మందు పిచికారి చేస్తుండగా కింద పడి ఉన్న విద్యుత్ వైరు తగలడంతో విద్యుత్ షాక్కుగురై మృతి చెందాడు. గత మూడు రోజులకు క్రిందట గాలి దుమారంతో కురిసిన ఆకాల వర్షాల వల్ల విద్యుత్ తీగల తెగి వరి పొలంలో పడ్డాయని, విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విద్యుత్ సరఫరా నిలిపివేయకపోవడంతో రైతు మృతి చెందాడని బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కొదుమూరు సబ్‌స్టేషన్ వద్ద మృతదేహంతో బైఠాయించారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా రైతు మృతి



చెందాడని రైతుకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న విద్యుత్ ఉన్నతాధికారులు రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మొదటి ప్రసాద్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వైరా సీఐ సాగర్, స్థానిక ఎస్సై నాగుల్ మీరా పోలీస్ సిబ్బందితో ఘటన స్థలాన్ని చేరుకొని కుటుంబ సభ్యులతో చర్చించి ఆందోళన విరమింప చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిరకు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూకల నరేష్ రెడ్డికి నివాళులర్పించిన నరేష్ రెడ్డి







**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 5-** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి గుండెపోటుతో అకాల మరణం పొందడంతో ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గ్రామ సహాయం నరేష్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి నరేష్ రెడ్డి మృతదేహంపై పుష్పగుంచం ఉంచి ఘనంగా నివాళులర్పించారు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన లేని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్తకు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

## పిండిప్రోలులో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు: యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్



**తిరుమలాయ పాలెం నవభూమి అక్టోబర్ 5-** చెడుపై మంచి సాధించిన విజయాన్ని దసరా పండగగా జరుపుకుంటామని తిరుమలాయపాలెం మండల యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్ అన్నారు. పిండిప్రోలు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం పీర్లకొట్టం బజారులో బృందావన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత దేవి మూడవ రోజులో భాగంగా శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గ మాత వద్ద మండల యువజన కాంగ్రెస్ మండల నాయకులు దూదిమెట్ల వెంకట్ కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పిటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల ప్రజలు చెడుని జయించి మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని దుర్గమాత ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బృందావన యూత్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

■ **పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** విద్యార్థులు శిక్షణ నైపుణ్యం పెంపోందించుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఏర్పాటు చేసిన కన్వీకేషన్ పుస్తకాలు పంపిణీ, ఏటీసీ భవన్ భూమి పూజ కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు పారిశ్రామిక విద్య ఎంతో అవసరం అన్నారు. 2008లో తాను ఈ ఐటీఐ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ ఐటీఐ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐటిఐ లో అంతర్గత రోడ్ల కోసం 10 లక్షలు, ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షలు, తాగునీటి సౌకర్యం కోసం ఆర్ఓఆర్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.10 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నుంచి ఏటువంటి సహకారాన్ని అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అందరికీ పుస్తకాలు అందుబాటులో ఉండవు అనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ అందించే ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలన్నారు. పుస్తకాలు అందించిన ఐటీసీ వారికి, కలెక్టర్ కు, అభినందనలు తెలిపారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలనిసూచించారు. విద్యార్థులు మంచి శిక్షణ పొంది ఉన్నతమైన కంపెనీలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలను బహుకరించారు. ఏటీసీ భవన ప్రారంభానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బి ప్రభాకర్, ట్రైనింగ్ ఆఫీసర్ రవి, సూపరింటెండెంట్ జ్యోతి రాణి, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇక్తాకర్, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఏ నరసయ్య, ఏటీసీ ఇంచార్జ్ రాజు, ఇతర సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









## పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# ఘనంగా బతుకమ్మ సంబురాలు

■ **ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు**

■ **కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు**





**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 5 –** చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మా.. తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా'.. అంటూ బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నాల్గవ రోజు బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు తమచిట్టి చేతులతో తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. బతుకమ్మలతో గ్రామం కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. తెలంగాణ సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేసింది. ఈ వేడుకలను సదాశివపురం గ్రామానికి చెందిన ముఖ్య పెద్దలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలతో బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేశారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పద్మావతి ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు సీనియర్ అధ్యాపకులు చాప వెంకటేశ్వర్లు అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు చివరిగా బతుకమ్మను ఘనంగా సాగనంపి నిమజ్జనం చేశారు

## శ్రీ ఆదర్శలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చింతకాని, నవభూమి ,అక్టోబర్ 5:** చింతకాని పరిధిలోని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా విద్యార్థులు చేసిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో సంతోషంగా గడిపారు. బతుకమ్మ వేడుకలు ఆవశ్య కత గురించి పాఠశాల కరస్పాండెంట్ బోడెపుడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. వేడుకలు అనంతరం బతుకమ్మలను సమీపంలోని వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో ఐసిడిఎస్ సీడీపీఓ కనకదుర్గ



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 5 :** అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ మెటీరియల్ తో పూర్వ ప్రాథమిక చిన్నారులచే బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్లు ఐసిడిఎస్, సిడిపిఓ కనకదుర్గ తెలిపారు. కిష్టారం సెక్టార్ సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో అయ్యగారిపేట 6వ అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ టీచర్ విజయమ్మ, ఆయా స్వరూప రాణి, పూర్వ ప్రాథమిక విద్యార్థుల సహకారముతో తయారుచేసిన ప్రీస్కూల్ మెటీరియల్ ను ఉపయోగించి బతుకమ్మలను అలంకరించి వినూత్నంగా బతుకమ్మ వేడుకలు జరిపామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన, పౌష్టికాహారం అందించడంతోపాటు మన పండుగల విశిష్టత తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇందిరా ఫెలోషిప్‌ని ఉత్తేజం చేస్తాం

### మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇందిరా ఫెలోషిప్ ని ఉత్తేజం చేస్తామని మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి నివాసంలో ఇందిరా ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా ఫెలోషిప్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిందే ఇందిరా ఫెలోషిప్ అని అన్నారు. ఇందిరా ఫెలోషిప్ ని నిర్మాణాత్మకంగా అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తామని అన్నారు. ఇందిరా ఫెలోషిప్ కో ఆర్డినేటర్ వై విజయ లక్ష్మి మాట్లాడుతూ రాజకీయ రంగంలో మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించబడిందన్నారు.

# సాయిస్ఫూర్తిలో బతుకమ్మ పండుగ సంబరాలు

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 5 :** మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బిటెక్ అన్ని బ్రాంచీలు,డిప్లొమా,యంబిఏ విద్యార్థినీలు, మహిళా సాధికారత సంస్థ సంయుక్తాధ్వార్యంలో శనివారం బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఒక్కక్క పువ్వేసి చందమామ ఒక్క జాము అయ్యే చందమామ వంటి పాటలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. కళాశాల విద్యార్థినీలు తెలంగాణ సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొన్నారు. బతుకమ్మలకు నైవేద్యం సమర్పించారు.సంప్రదాయ అలంకరణలతో బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం నిండిపోయింది.ఈ సందర్భముగా కళాశాలలో సంతోషంగా,ఉత్సహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా బతుకమ్మ పండుగను కళాశాల విద్యార్థినీలు,మహిళా ఉద్యోగినీలు జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయమన్నారు.ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు.దేశంలో ఒక్క తెలంగాణలో తప్ప ఎక్కడా ఇలాంటి పండుగ లేదన్నారు. బతుకమ్మ పండుగలో పాటలదే ప్రాధాన్యత అన్నారు. పూర్తిగా జీవనశైలిని, ఆత్మీయతలను తెలియజెప్పేలా బతుకమ్మ పాటలుంటాయన్నారు.తెలంగాణ ఉద్యమంలో భాగంగా సాంస్కృతిక అస్తిత్వం నిలుపుకునే ప్రక్రియలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. బతుకమ్మ పండుగ అంటేనే ముందుగా తంగేడు పువ్వులు, బంతి పువ్వులు,



చామంతి పువ్వులు,నందివర్ధనం పువ్వులు,గుమ్మడి పువ్వులు, బీర పువ్వులు, కట్ల పువ్వులు, కలువ పువ్వులు గన్నేరు పువ్వులను సేకరించి పళ్లెంలో పేర్చి అలంకరిస్తారన్నారు. సకల సౌభాగ్యాలు సమకూర్చాలని భక్తి శ్రద్దలతో బతుకమ్మను పాటల రూపంలో వేడుకుంటారన్నారు. బతుకమ్మ పండుగకు ఉన్న విశిష్టతను వివరిస్తూ అత్యంత భక్తి శ్రద్దలతో 9 రోజులు పాటు మహిళలు అందరు కలసి సాంప్రదాయపదంగా జరుపుకుంటా రన్నారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

■ అఖిలభారత రైతు కూలీ సంఘం డిమాండ్

**గుండాల అక్టోబర్ 5 నవభూమి:** పంట రుణాలు కావాలని రైతులు గత ఆరు నెలల క్రితం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) బ్యాంకులో రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటే ఇప్పటి వరకి పంట రుణాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని, ఇందుమూలంగా రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని, ఇప్పటికీ ఎస్బిఐ బ్యాంకులో 400కు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే దరఖాస్తులు చేసుకున్న రైతులకు పంట రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్ష కార్యదర్శులు బచ్చల సారన్న, కొమరం సీతారాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి అఖిలభారత రైతు కూలి సంఘం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బిఐ) బ్యాంకు ముందు ధర్నా నిర్వహించి బ్యాంకు మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ స్పందించి రీజనల్ మేనేజర్ (ఆర్ ఎం) గారితో శారవాణి ద్వారా మాట్లాడించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో రీజినల్ మేనేజర్ ఆర్ ఎం మాట్లాడుతూ వెంటనే గుండాల ఎస్బిఐ బ్యాంకును సందర్శించి రైతులు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వీలైనంత తొందరగా ఎస్బిఐ బ్యాంకు ద్వారా రైతులకు రుణాలందే విధంగా చూస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం పంట రుణాలు మంజూరు చేయకపోతే రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల నాయకులు ఈసం మంగన్న, పెండకట్ల పెంటన్న, వజ ఎర్రయ్య, మోకాళ్ళ బుచ్చయ్య, కుంజ గిరిజయ్య, కల్తి నరసింహారావు, బోడ వీరు, కల్తీ రామ్మూర్తి, పూనెం పొట్టయ్య, తాటి రమేష్, కల్తీ ప్రమోద్, అరెం రామారావు, ఈసం సుధాకర్, మోకాళ్ళ పోతయ్య, అరెంమంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీదేవి అలంకారంతో అమ్మవారి దర్శనం



**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 5 :** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాముననే స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు.శనివారం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్నది.శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు నేడు మూడవ రోజు ఉత్సవంలో భాగంగా ఉదయం 5 గంటల నుండి నిత్య అర్చనలు,అనుస్థాన ములు,హెూమములు, మండపారాధనలు ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్



శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు.ఉదయం 11 గంటల నుండి పురుష సూక్త,శ్రీ సూక్తహెూమ ములు,గో పూజలు జరిపారు.శనివారం దుర్గాదేవి అమ్మవారిని గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది.స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 750 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధి కారి కొత్తూరు జగన్మోహనరావు వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,పర్యవేక్షణాధికారి కె.విజయ కుమారి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, రమణ బాబు, రఘురామకృష్ణ శాస్త్రి, సుదర్శనశాస్త్రి , పండితులు, విజయ కృష్ణ, అనంత శయన చార్యులు, సాయి అభిలాష్, సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించండి: అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**చంద్రుగొండ అక్టోబర్ 5 నవభూమి:** పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తానని, ప్రతి యొక్కరు సహకరించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం మద్దుకూరు, అన్నారంతండా, గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు, దత్తత మహ్మద్ నగర్ గ్రామంలో సీసీ రోడ్లు రూ.2.20కోట్ల రూపాయలతో నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు. తిప్పనపల్లి పంచాయితీ మహ్మద్నగర్ గ్రామాన్ని తాను దత్తత తీసుకోవడం జరిగిందని, ఇకపై మహ్మద్నగర్ గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్శాఖ డీఈ సైదురెడ్డి, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపిడిఓ అశోక్, ఏఈ శ్రీనివాసరావు, ఎంపిఓ ఖాన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, నాయకులు అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నల్లమోతు వెంకటరమణ, ఎలుక రాజేశ్వరరావు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టకు ముహూర్తం ఖరారు

**గార్ల, నవభూమి, అక్టోబర్ 5:** గార్ల మండలం మర్రిగూడెం శివారులోని శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్టకు ముహూర్తం ఖరారు చేశారు. ఈమేరకు శనివారం ముహూర్తం వివరాలతో పాటు ఆలయం లో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల నిర్వహణ పత్రాన్ని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య విడుదల చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెంకటేశ్వర స్వామి ఆలయం లోని పురాతన ధ్వజస్తంభం కూలీ పోయిన విషయం పాఠకులకు విదితమే. దీంతో తిరిగి నూతన ధ్వజస్తంభం పునః ప్రతిష్ట చేయాలని ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు నిర్ణయం తీసుకోవడంతో ఆలయం లో ప్రాకారాల నిర్మాణానికి కోటి ఐదు లక్షల రూపాయలు అందించి ఎన్ ఆర్ ఐ దంపతులు పులి గోపాల్ రెడ్డి- ప్రమీల రెడ్డి లతో పాటు స్థానికులు కొందరు విరాళాలు అందించారు. దీంతో ఆలయ అర్చకులు ధ్వజస్తంభం పునః ప్రతిష్టకు శ్రీ కారం చుట్టారు. ఈనెల 13 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ 16 వ తేదీన ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు అలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఆలయ ఈవో సమత, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన విద్యారత్న డాక్టర్ మద్దిశెట్టి

- ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా
- అభినందనలు తెలిపిన మిత్రులు,పూర్వ విద్యార్థులు

**జూలురుపాడు,అక్టోబర్ 05 (నవభూమి ప్రతినిధి)** ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు విశదీకరించి, వివరించి, సాదృశ్యంగా ఆచరించి, జీవిత విలువలను నేర్పిస్తారు.గొప్ప స్ఫూర్తిని అందిస్తారు.విద్యార్థులకు మార్గదర్శనం చేసే గొప్ప నావికుడు.తను అందించిన జ్ఞానమే భావి జీవితానికి వెలుగు రేఖ ఈ మాటలు అక్షరాల నిజం చేసి పదవీ విరమణ అనంతరం అనేక సంస్థలు, వేదికలు,సామాజిక,కళా,సినీ రంగ,సాహిత్య అకాడమిల చేత డాక్టరేట్ మొదలుకొని,స్వర్ణ కంకణం,పలు బంగారు పతకాలు,పదుల సంఖ్యలో అవార్డులు రివార్డులు,పురస్కారాలు అందుకున్న మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ నివాసి విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు కు సరిగ్గా సమకూరాయి. సమాజంలో గురువు యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఆయన సేవలను విశ్వవ్యాప్తంగా కొనియాడడానికి, ఆయన హక్కులను కాపాడడానికి యునెస్కో 1994లో అక్టోబర్ 5వ తేదిని అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం గా ఏర్పాటు చేసింది.ఆ వేడుకలను పురస్కరించుకొని శనివారం పలువురు మిత్రులు, పూర్వ విద్యార్థులు,అనేక




రంగాల ప్రముఖులు డాక్టర్ మద్దిశెట్టి సేవలను యాది చేసుకొని అభినందనలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినోత్సవాన్ని సెప్టెంబర్ 5 తేదీన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. అక్టోబర్ 5 వ తేదీన ప్రపంచ ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుతారు.వందలాది దేశాల్లో జరిగే ఈ వేడుక లలో ఉపాధ్యాయులను గౌరవ సూచకంగా సన్మానిస్తారు.తన విద్యాబోధన ,క్రమశిక్షణ, అంకిత భావం,వృత్తిని దైవంగా భావించి పదవి కాలంలో ఇతర వ్యాపకాలు లేకుండా, ఏ రోజు సెలవు తీసుకోకుండా, వందలాది మంది డాక్టర్ లను, వేలాది మంది ఇంజనీర్ లను ,పదుల సంఖ్యలో లాయర్ లను అన్నిటికంటే ముఖ్యంగా మంచి పౌరులుగా తీర్చిదిద్ది,చెప్పినది ఆచరించి ఉపాద్యాయ వృత్తికి వన్నె తెచ్చిన డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు భవిష్యత్ లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని పలువురు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం

# చర్ల మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా తోటపల్లి రమణ నాయి

**చర్ల అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జిల్లా కార్యనిర్వాహ అధ్యక్షులు కురుమళ్ళ శంకర్ ఆధ్వర్యంలో మేడిశెట్టి శ్రీనివాసరావు చేతుల మీద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నాయి బ్రాహ్మణ హక్కులపై సమస్యలపై నాయి బ్రాహ్మణ కేటాయించిన కేటాయించిన బడ్జెట్ బి సి రిజర్వేషన్ల అంశాలపై సాధించుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా పదవి బాధ్యతలు తీసుకోవడమైనది. నిరంతరం నాయి బ్రాహ్మణ సమస్యలపై పోరాడుతానని, తెలియపరుచుకోవడమైనది. తెలంగాణ నాయి బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమాల వెనుక అనేక కారణాలు, చారిత్రక అంశాలు ఉన్నాయి. హిందూ సమాజంలో ఉన్న బ్రాహ్మణులు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఇతర కీలక వనరులపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని, తద్వారా వారి ఆధిపత్యాన్ని కొనసాగించడం మరియు అట్టడుగు కులాలను అణచివేయడం ఒక ప్రాథమిక కారణం. రాజకీయ మరియు సామాజిక ఉద్యమంగా ఉన్న బ్రాహ్మణుల మధ్య సాంస్కృతిక, భాషాపరమైన తేడాలను ఎత్తిచూపడం ద్వారా ఈ బ్రాహ్మణ వ్యతిరేక సెంటిమెంట్లో గణనీయమైన పాత్ర పోషించింది. రాజకీయ మరియు ఆర్థిక రంగాలలో తమకు తగిన ప్రాతినిధ్యం లేదని భావించే అట్టడుగు కులాలు ఎదుర్కొంటున్న పేదరికం మరియు బహిష్కరణ మరొక అంశం.ఇది సామాజిక న్యాయం కోసం పెరుగుతున్న డిమాండ్, కావున శతాబ్దాలుగా అమలులో ఉన్న కుల ఆధారిత క్రమానుగత వ్యవస్థ యొక్క తిరస్కరణకు దారి తీస్తుంది. కావున ఇక మీదటైనా తెలంగాణ గవర్నమెంట్ నాయి బ్రాహ్మణ గుర్తించి మా నాయి






బ్రాహ్మణ సమస్యలపై హక్కులకై గవర్నమెంట్ పథకాలపై మా నాయి బ్రాహ్మణులకు మాట్లాడే చట్ట సభల్లో అవకాశం కల్పిస్తారని నాయి బ్రాహ్మణ బీసీ సంఘం మండల అధ్యక్షులు తోటపల్లి రమణ ప్రభుత్వాన్ని కోరడమైనది

## శంషాబాద్ నూతన మున్సిపల్

# భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి జిల్లా నవభూమి:** మున్సిపల్ పరిధిలోని సింప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన నూతన మున్సిపల్ భవనాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మున్సిపల్ చైర్పర్సన్ సుష్మారెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఘన స్వాగతం పలికారు, అంతర్జాతీయంగా పేరున్న శంషాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐ. టి., పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం శంషాబాద్ పట్టణంలో నూతనంగా దాదాపు 6 కోట్ల వ్యయంతో నిర్మించిన పురపాలక సంఘ కార్యాలయ భవనమును రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజానీకానికి మెరుగైన జీవన శైలి అందిస్తామని, చదువుకున్న పిల్లలకు రాబోయే కాలంలో స్కిల్ యూనివర్సిటీ ద్వారా వారి నైపుణ్యాన్ని బట్టి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మహిళలకు మెప్మాతోపాటు ఇతర గ్రూప్ లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు వారికి స్థలం కూడా ప్రభుత్వమే కేటాయించేలా చర్యలు



తీసుకుంటామని అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రత్యామ్నాయంగా ఇండ్లు ఇప్పించడంతో పాటు వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, మూసీ ప్రక్షాళనకు అందరూ కృషి చేయాలని, ఈ మూసీ నదిలో స్వచ్ఛమైన నీరు ప్రవహించే విధంగా, మూసీ ఇరువైపులా సుందరికరణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

# సీతారామ ప్రాజెక్టు పనులల్లో ప్రభుత్వ జాప్యం తగదు

## సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్




**ములకలపల్లి అక్టోబర్ 5 నవభూమి:** ములకలపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్ట్ పనులల్లో రాష్ట్ర ప్రభుత్వం జాప్యంగా పనులు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని కమలాపురం సిపిఎం పార్టీ శాఖ మహాసభలో అయన హాజరై మాట్లాడుతూ ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూసుగూడెం పంప్ హౌస్ దగ్గర సీతారామ ప్రాజెక్ట్ ను అంగరంగ వైభవంగా ప్రారంభించారని, నెలల గడుస్తున్నా సీతారామ ప్రాజెక్టు పనులల్లో జాప్యం జరుగుతుందని వెంటనే పనులు పూర్తి చేసి రైతులకు సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి సంవత్సరాలు గడుస్తున్నా,పాలకులు మారినా పనులు వేగంమాత్రం పెరగటం లేదని అన్నారు. నిర్మాణం పూర్తయిన కాలువల్లో పూడిక చేరి కాలువలు చెట్లు తోనిండి పోయిందని కాలువకు ఇరువైపులా రక్షణగా ఉండటానికి కాలువలు తవ్వి పోసిన మట్టిని సైతం లారీలు ద్వారా కొంత మంది వ్యక్తులు అక్రమంగా తవ్వకొని పోతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా త్వరితగతిన పనులు నాణ్యత గా పూర్తి చేసి రైతులకు సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు గొగ్గల ఆదినారాయణ, కుంజా రాంమూర్తి, ఊకంటి రవికుమార్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా రూ.రెండు లక్షల చెక్కు కానిస్టేబుల్ రమణా రెడ్డి కుటుంబానికి అందజేత

**కొత్తగూడెం అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** ఇటీవల మరణించిన 2000 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ రమణారెడ్డి కుటుంబానికి తమ తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా కానిస్టేబుల్ కుటుంబానికి అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. తమతో పాటు పోలీస్ శాఖలో భర్తీ అయిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటూ ఆర్థికంగా వారికి కొంత సహాయాన్ని అందజేసిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మరణించిన కానిస్టేబుల్ రమణారెడ్డి ప్రస్తుత కుటుంబ పరిస్థితులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, 2000 బ్యాచ్ నకు చెందిన సుమారు 15 మంది కానిస్టేబుళు ్ళ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

■ తెలుగు దేశం నాయకులు అరెం రామయ్య డిమాండ్



**జూలూరుపాడు,అక్టోబర్ 05 (నవభూమి ప్రతినిధి)** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు అరెం రామయ్య డిమాండ్ చేశారు.మండల పరిధిలోని కాకర్ల గ్రామం లో శని వారం తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయిలో ఎంతో పటిష్టంగా ఉందని కార్యకర్తలు,అభిమానులు చెక్కు చెదర లేదని కేవలం నాయకులు మాత్రమే రాజకీయ పబ్బం గడపుకోటానికి అధికారం ఉన్న పార్టీల వెంట వెంపర్లాడుతున్నారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదం పునాదులపై ఏర్పడిన తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని అనేకసార్లు రుజువైనట్లు చెప్పారు.

మానవుని కి కావాల్సిన కనీస అవసరాలు కూడు,గూడు,బట్టలని వాటిని అందించడానికి తొలుత సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని కిలో రెండు రూపాయల బియ్యం,జనతా వస్త్రాలు,పక్కా గృహాలు అందించి అసలైన పేదల పార్టీగా గుర్తింపు పొందినదని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ఏ రాజకీయ పార్టీ అయినా ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనే నేటికీ మేనిఫెస్టో లో పొందుపరుస్తున్నాయని



తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో సైతం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందని గత రెండు దశాబ్దాలుగా అధికారంలో లేనప్పటికీ ప్రజాభిమానంలో ముందు వరుసలో ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటు తామని ధీమా వ్యక్తంచేశారు.కాకర్ల గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.త్వరలోనే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రైతు రుణమాఫీ అమలులో బొక్కబోర్ల పడ్డదని,వానాకాలం వ్యవసాయ సీజన్ దాటిపోతున్న రైతు భరోసా ఊసే లేదని,పక్కా గృహాలు ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని,వృద్ధులకు 4000 ఆసరా పింఛన్,మహిళలకు దసరా కానుక చీరెలు,2500 నగదు జమ మాటమరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీ డీ పీ నాయకులు చలమల గోవిందు,రోకటి బాబు, గ్రామ స్థాయి నాయకులు,పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# బీద కుటుంబానికి ధనసరి శ్రీను దంపతులు వితరణ

**బూర్గంపాడు అక్టోబర్ 5 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన మోతుకూరి ఆగయ్య, భార్య ముత్తమ్మ, కుమారుడు శోభన్ బాబు వీరిది కటిక పేదరికం. స్థానికుల అందరికీ విదితమే. ఆగయ్య పక్షవాతం వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఈ కుటుంబానికి నిలువ నీడ లేక మొరంపల్లి బంజర పశు వుల సంత ప్రాంగణంలో ఎనిమిది సంవత్సరాలుగా తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు శోభన్ టీబీ వ్యాధితో మంచానికి పరిమితమయ్యాడు. భార్య ముత్తమ్మ బస్టాండ్ ఆవరణలో మొక్కజొన్న కంకులను కాలుస్తూ వచ్చిన రూపాయి, రూపాయిని కూడబెడుతూ వచ్చిన నగదును ఆ ఇద్దరి మందులకు ప్రతినెల ఖర్చు పెడుతూ వారికి ఎటువంటి ప్రాణహాని జరగకుండా కాపాడుతూ వస్తుంది. ఈ దీనగాథాను తెలుసుకున్న దనసరి శ్రీను దంపతులు శనివారం శ్రీను పుట్టినరోజు కావడంతో ఆగయ్య నివాసం ఉంటున్న ప్రాంగణానికి చేరుకొని పుణ్య దంపతులు ఊదర మనసుతో ఆగయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. నిత్యం మనం చూస్తూనే ఉన్నాం ఎందరో అభాగ్యులు నిల్వ నీడ లేక, కడుపున పుట్టిన బిడ్డలు కన్న తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో వృద్ధాప్యంలో ఏ పని చేయలేక ఎందరో అభాగ్యులు బిక్షటన చేస్తూ బస్టాండ్ లో, పశువుల సంత, దేవాలయాల్లో తల దాచుకుంటూ జీవిస్తుంటారు. ఆగయ్య



కూడా వయసులో ఉన్నప్పుడు అన్ని రకాలుగా తను శ్రమించి ఆ కుటుంబం ఆలనా పాలనా చూసుకున్నాడు. వయస్సు పై పడటం, పక్షవాతం రావటంతో ఆ కుటుంబం దిక్కుతోసని స్థితిలో, ఎవరైనా అపన్నా హస్తాలు ఆదుకోవాలని కోరుతున్నారు. వారికి నిత్యవసరాలు వితరణ చేసిన ధనసరి శ్రీను దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలనిఆ వృద్ధులు వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ధనసరి శ్రీను, ధనసరి నళిని, పోడియం సత్యం, గుజ్జు గోపాలకృష్ణ, నవభూమి రిపోర్టర్ శనగ మల్లేష్, ఆదివాసి మండల నాయకులు మండి భాస్కర్ లు పాల్గొన్నారు.

# పాండురంగాపురం ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

■ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని పాండురంగాపురం గ్రామస్తులు, రైతులు తమ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు తమ మద్దతు ప్రకటించారు. శనివారం అయన దీక్ష శిభీరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు పాండురంగాపురం గ్రామస్తులు తమ గ్రామం లో నెలకొన్న అనేక సమస్యల మీద పార్టీల కు, కులాలకు, మతాలకు అతీతంగా పోరాటం చెయ్యడం చాల గొప్ప విషయమన్నారు.ఈ పంచాయితీ లో భూమి ఉన్న ప్రతి రైతులకు తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చెయ్యాలని, అదే విధంగా ధరణి రద్దు చేసి, అర్హులైన రైతులందరికీ పట్టా పాస్ బుక్స్ ఇవ్వాలని అన్నారు. పాండురంగాపురం లోని ప్రతి రైతు కు రైతు బంధు భీమా సదుపాయం కల్పించాలని అన్నారు. పాండురంగాపురం పంచాయితీ లో



పండిస్తున్న ఫామాయిల్ రైతులకు డ్రిప్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు. ఈ పంచాయతీ లోని లోని తుమ్మల చెరువుకు,ఎర్రగడ్డ చెరువులకు రహదారులు ఏర్పాటు చెయ్యాలని కోరారు. సియస్ఆర్ ఫండ్స్ ను పాండురంగాపురం గ్రామ అభివృద్ధికి కేటాయించాలని అన్నారు. ఈ గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు చేసే ఎటువంటి ఉద్యమానికైనా బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో దాసరి, రమేష్, బాబురావు, ఉపేందర్, లాలు, వెంకటేష్, నగేష్, మధుసూదనరెడ్డి, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన శబ్ద కాలుష్యంపై పోలీసుల ఉక్కుపాదం

**కొత్తగూడెం అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలు, డిఎస్పీ షేక్ అబ్దుల్ రహ్మాన్ సూచనల మేరకు ట్రాఫిక్ పోలీసులు వాహన శబ్ద కాలుష్యం పై ఉక్కుపాదం మోపారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లు మార్చి శబ్దాలు చేస్తూ ఇబ్బంది పెట్టె వాహనాలు, ముఖ్యంగా బుల్లెట్ వాహనాలను శనివారం పోలీసులు కాపు కాసి పట్టుకున్నారు. వాటి సైలెన్సర్ లు తీయించి, రోలర్ తో తొక్కించారు. మళ్ళీ వాహనాలకు ఇటువంటివి బిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. డిఎస్పీ రహ్మాన్, సీఐ శివ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై కే. నరేష్ పాల్గొన్నారు. పట్టణంలో శనివారం నాటి ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ సంచలనం సృష్టించింది









## బిటిపిఎస్‌లో విద్యుత్ ఉద్యోగ జేఏసీ ధర్నా

**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** రామగుండంలో నిర్మించబోయే 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చేస్తున్న ఆందోళన కొనసాగుతోంది. దశల వారి ఆందోళన లో భాగంగా బిటిపిఎస్ లోని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయం లో జేఏసీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసంగించారు. రామగుండంలో థర్మల్ విద్యుత్ కేంద్రం జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించేలా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విద్యుత్ కేంద్ర నిర్మాణం పై సెంట్రల్ జేఏసీ పిలుపు మేరకు ఉద్యమ కార్యచరణ ఉంటుందని, ఆ ఆందోళనను కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంధన శాఖ దిగివచ్చే వరకు ఆందోళన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ బిటిపిఎస్ బ్రాంచ్ అధ్యక్షులు బి రవి ప్రసాద్, జేఏసీ నాయకులు సి హెచ్ రాజబాబు, రవితేజ, కార్మిక సంఘ నాయకులు వి ప్రసాద్, బి కృష్ణ, వెంకట్రాం, వీరస్వామి, సిద్దుల హుస్సేన్ మహిళా నాయకురాలు అల్తాఫా, కల్పన తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అమలు చేయాలి

- ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి






**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అమలు చేయాలని, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దని భారత కార్మిక సంఘాల సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ లోని నటరాజ్ సెంటర్లో ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. భవణ నిర్మాణ కార్మికులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డును తీసుకొని సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, వివాహ కానుక లక్ష రూపాయలు, ప్రసవించిన వారికి 50వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల వయసు దాటిన కార్మికులకు పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరాకుల నరసింహారావు, జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, ఎర్రం శ్రీనివాస్, కొప్పుల నరసింహారావు, భాస్కర్, రాజేష్, మల్లేష్, రవి పాల్గొన్నారు.

## ఐకేపీలో ఆరు లక్షలు గోల్ మాల్

- ఫోర్జరీ సంతకాలతో డ్రా
- సిబ్బంది అప్రమత్తంతో పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ
- డ్రా చేసిన సొమ్ము తిరిగి చెల్లిస్తానని ఏపీఎం హామీ
- గత ఏపీఎంలపై ఇవే ఆరోపణలు
- తూతూ మంత్రంగా విచారణ




**గుండాల అక్టోబర్ 5 నవభూమి::** గుండాల మండలంలో ఇందిరా క్రాంతి పథకం ఐకేపీ లో అక్రమాలు చోటు చేసుకున్నాయి. వెలుగు పథకం లో చీకట్లు విరజిమ్ముతున్నాయి. ఐకేపీ లో ఏపిఎం గా పని చేస్తున్న వ్యక్తి ఐదు చెక్కుల ద్వారా సుమారుగా ఆరు లక్షలు అక్రమంగా ఫోర్జరీ సంతకాలు ద్వారా డ్రా చేసి స్వాహా చేసినట్లుగా విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఐకేపీ కి సంబంధించిన స్వయం సహాయ సంఘాలు గ్రూప్ ఖాతాలో డబ్బులు మాయం అయ్యే సరికి మండల మహిళా సమైక్య అధ్యక్షులు సిబ్బంది బ్యాంక్ ఖాతాలు సరి చూసుకునే సరికి డబ్బులు మాయం అయినట్లు గుర్తించారు. ఇది మొత్తం ఏపీఎం ద్వారా జరిగినట్లు గుర్తించారు. మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పోలీసు స్టేషన్ లో పిర్యాదు కూడా చేశారు. పోలీసులు ఎదుట స్వాహా చేసిన సొమ్ము తిరిగి చెల్లిస్తామని ఏపిఎం ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై డి ఆర్ డి ఏ పిడి, డీపీఎం విచారణ చేపట్టారు. భాద్యుల నూ సస్పెన్షన్ చేయుటకు డి ఆర్ డి ఏ లో రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే గుండాల మండలం లో గతంలోనే పని చేసిన చాల మంది ఏపీఎం లు ఇలాగే డబ్బులు స్వాహా చేసినట్లు సమాచారం. డి ఆర్ డి డి ఓ అధికారులు తూతూ మంత్రాంగ విచారణ చేసి చేతులు దులుపుతున్నట్లు తెలుస్తోంది. గుండాల ఐకేపీ అధికారులు పై లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. దీనిపై డి ఆర్ డి ఓ పిడి విద్యా చందన మేడం వివరణ కోరగా స్పందించారు. విచారణ అధికారిగా డి పీఎం నూ నియమించారు. విచారణ నివేదిక రాగానే జిల్లా కలెక్టర్ కు నివేదించి చర్యలు తీసుకుంటామని పిడి నవభూమి దినపత్రిక తో చెప్పారు.

## ఆరోగ్య వరప్రదాయని మన బతుకమ్మ పండుగ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్



**టేకులపల్లి అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జరిగిన బతుకమ్మ వేడుకల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని బతుకమ్మ తల్లి పండుగలో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో సుగుణాలు ఉన్నాయని అన్నారు. వైద్య సిబ్బందితో కలిసి ఆడి పాడి సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దివేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య, సింగ్, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, వీరభద్రమ్మ, ఎల్లమ్మ, నాగలక్ష్మి, రమాకుమారి, స్వప్న, సైదమ్మ, కమల, మానస, కళావతి, అరుణకుమారి, స్రవంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మి గణపతి ఫర్టిలైజర్స్ అధినేత పారిశుద్ధ్య కార్మికులకు చిరు సత్కారం

### పేదల పెన్నిధి, ఆపదబందవుడు, సహాయకుడు కైపు లష్మినారాయణ రెడ్డి



**బూర్గంపాడు అక్టోబర్ 5 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ గణపతి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత కైపు లక్ష్మి నారాయణ రెడ్డి,శివలక్ష్మి దంపతులు పారిశుద్ధ మహిళ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా చిరు సత్కారం చేసి నిత్యవసరాలకు కానుకగా 2వేల రూపాయల నగదును అందించారు. కైపు లక్షణాన్ని రెడ్డి చేనేత ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఒక సేవకుడిగా, కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, రైతులకు ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ రూపంలో మేలైన మందులను అందిస్తూ రైతులు నష్టపోకుండా పలు సూచనలు చేస్తూ రైతాంగాన్ని సైతం అభివృద్ధి పథంలో నడిపిస్తూ, తను ఒక రైతుగా ఎన్నో కష్టాలు, వడిదుడుకులు ఎదుర్కొని రైతులు నకిలీ మందులతో నష్టపోకుండా ఎరువుల దుకాణం పెట్టి రైతన్నల పాలిట ఒక మిత్రునిగా, పలు సంఘ సేవ కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఒక గుర్తింపు సాధించుకున్న వ్యక్తి లక్ష్మీనారాయణ రెడ్డి. ఇటీవలే తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా గిరిజన ప్రాంతమైన బుడ్డగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన సామగ్రిని నోట్ బుక్స్, పెన్నులు పెన్సిళ్లు, జామెంట్రీ బాక్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, అందించి నేటి బాలలే రేపటి పౌరులని వ్యాఖ్యానించారు. నేడు పారిశుధ్య మహిళా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలు మరువలేవని దంపతులు ఇద్దరు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కైపులక్ష్మి నారాయణరెడ్డి, భార్య శివలక్ష్మి, ఆనంద్, తదితరులు పాల్గొని పారిశుద్ధ మహిళా కార్మికుల వృత్తిని గౌరవించారు.

## కేటీపీఏస్ చీఫ్ ఇంజనీర్‌ను కలిసిన ఆర్టిషన్స్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ



**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ కు చెందిన ఐదు, ఆరు దశల సిఈ ని తెలంగాణ విద్యుత్ ఆర్టిషన్స్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేఏసీ కమిటీని చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు కు పరిచయం చేశారు. ఆర్టిషన్ కన్వర్షన్ సాధన కొరకు పాల్వంచ కేటీపీఎస్ యూనియన్ ఆఫీసుల ఆవరణలో ఉన్న వాలీబాల్ గ్రౌండ్లో ఈ నెల 7 న సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించే మహాసభ కార్యక్రమం గురించి సిఈ కు వివరించారు. ఈ మహాసభకు రాష్ట్ర చైర్మన్ కె ఈశ్వరరావు, కన్వీనర్ ఎంఏ వజీర్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ జేఏసీ చైర్మన్ ఎం నరసింహారెడ్డి, కన్వీనర్ తోట త్రినాథ్, కో చైర్మన్ ఎన్ రమేష్, ఓ కన్వీనర్ రజనీకుమార్, జాయింట్ సెక్రెటరీ శారద, పరిపూర్ణ, సాయికిరణ్, బిల్లా కన్నయ్య, సాయిబాబా, టి రమేష్, వీరస్వామి, రాధాబాయి, సేవ్య లతో పాటు కమిటీ సభ్యులు ఆర్టిషన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటస్వామి నిస్వార్థ సేవా తత్పరుడు ఆదర్శ ప్రాయుడు

■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** వెంకటస్వామి నిస్వార్థంగా రాజకీయ జీవితంలో ఎంతోమందికి సేవ చేసి యావత్తు జాతికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ( రెవెన్యూ ) తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటస్వామి చిత్రపటానికిఅదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వెంకటస్వామి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. ఈ



కార్యక్రమంలో వెంకటస్వామి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. స్వర్గీయ వెంకటస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ శాఖల మంత్రిగా పనిచేశారని, ప్రజలకు విశేష సేవలు అందించారని, ఆయన త్యాగం, అంకిత భావం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి రమాదేవి, ఎల్ డి ఎం వెంకటరామిరెడ్డి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ రమేష్, డి ఎం ఓ త్రినాథ్ బాబు, శ్రీనివాసరావు ఏటీవో, డి సెక్షన్ సూపరిండెంట్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం త్వరితగతిన సిద్ధం చేయాలి

■ కళాకృతులు అమ్మి జీవనోపాధి పెంపొందించుకోవాలి

■ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం గిరిజన తెగలకు సంబంధించి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేసి వారి యొక్క కళాకృతులు అమ్మకాలు చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి త్వరితగతిన మ్యూజియంను అన్ని హంగులతో తయారుచేసి సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం తన ఛాంబర్ లో ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు మరియు వెదురు మరియు మట్టితో డిజైన్ గా తయారు చేసే సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆచార, వ్యవహారాలు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు వారి యొక్క సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు తయారుచేసి మ్యూజియం తిలకించడానికి వచ్చే యాత్రికులకు అందించడానికి మ్యూజియంను తయారు చేయించాలని ఆయన అన్నారు. గిరిజన వంటకాలు తయారు చేయడానికి తప్పనిసరిగా మట్టితో కట్టిన ఇల్లు నిర్మించాలని, యాత్రికులు కూర్చొని గిరిజన వంటకాలు ఆస్వాదించడానికి వెదురుతో తయారుచేసిన కుర్చీలు, సోఫాలు ఏర్పాట్లు చేయాలని, అలాగే రెస్టారెంట్ కూడా సర్వ సుందరంగా వెదురుతో తయారు చేసిందే ఏర్పాటు చేయాలని, యాత్రికులు గిరిజనులకు సంబంధించిన వివిధ కళాకృతులతో సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా హాలు ఏర్పాటు చేయాలని, మ్యూజియం వెనుక భాగాన వెదురు యొక్క ప్లాంటేషన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. అలాగే గిరిజనుల యొక్క పాతకాలపు వేటాడే వస్తువులను మరియు ఆర్చరీ, ఇతర వస్తువులు చిన్నపిల్లలు ఆడుకోవడానికి అనువుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి యాత్రికులకు అనుకూలంగా ఉండేలా గిరిజన వంటకాలు తయారు చేసే మట్టితో కట్టే వంట ఇల్లు, ప్లాంటేషన్ ఏర్పాట్లు, కూర్చోవడానికి కుర్చీలు, సోఫాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ఏర్పాట్ల పరిసరాలను ఆయన పరిశీలించారు. అనంతరం మ్యూజియంలోని వస్తువులు ఏ వస్తువుకి ఆ వస్తువు సెక్టార్లవారీగా స్టాల్స్ ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన చరిత్ర మ్యూజియం చూడడానికి వచ్చే యాత్రికులకు అర్థమయ్యేలా ప్రదర్శించాలని, ఇంకా ఇతర పాతకాలపు వస్తువులు ఏమైనా ఉంటే వెంటనే మ్యూజియంలో ఏర్పాటు చేయాలని, రెండు నెలల్లో అన్ని ఏర్పాట్లు సమకూర్చి మ్యూజియంను సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని కమిటీ సభ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, ఏటీడీఓ అశోక్ కుమార్, ఏసీఎంవో రమణయ్య, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, మట్టి, వెదురుతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసే డిజైనర్లు శ్రవణ్ కుమార్, దేశ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.










# ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు ఒక్క కార్డుతోనే ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఫ్యామిలీ డిజిటల్ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు వర్తక సంఘం ప్రాంతంలో అధికారులు నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ వివేక్ తో కలిసి కొత్వాల పరిశీలించారు. వారి వద్ద నుండి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో గతంలో లేని రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు లేని వివరాలను ఇందులో తేలుపవచ్చున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులు పొందాడానికి ఈ డిజిటల్ కార్డు మాత్రమే ప్రామాణిక మ న్నారు. కుటుంబానికోక డిజిటల్ కార్డు, అందజేసి, దానిలో అన్ని వివరాలు పొందుపరుస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఆర్ ఐ రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎసవీఆర్కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, పాబోలు నాగేశ్వరరావు, బాడిశ శంకరరావు, హర్షవర్ధన్, సురేష్, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్‌ను ఖండించండి

### న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు



**గుండాల అక్టోబర్ 5 నవభూమి:** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రములో రాష్ట్ర, కేంద్ర పోలీస్ లు 32 మంది కి పైగా మావోయిస్టు పార్టీ వారిని కాల్చి చంపడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఖండిస్తున్నదని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పేర్కొన్నారు. నారాయణ పూర్ దంతెవాడ సరిహద్దు నేందురు తులతులి అడవుల్లో మావోయిస్టులు సమావేశం అయినట్లు సమాచారంతో కుంబింగ్ చేసి ఎన్కౌంటర్ తో కాల్చేశారు. ఇది దుర్మార్గపు చర్య అని, హోం మంత్రి అమిత్ షా నిస్వార్థంగా ప్రజల పక్షాన పని చేసే నక్సల్స్ పై ఆపరేషన్ కగార్, ఆల్ అవుట్ ఆపరేషన్ పేరుతో అనేక పథకాలు తీసుకొచ్చి భూమి, భుక్తి, విముక్తి కోసం పేద ప్రజల సమస్యల పట్ల అమ్మను వదిలి, నాన్నను వదిలి, కుటుంబాలను వదిలి చదివిన చదువులు ఉద్యోగాలు వదిలి, ప్రజల కోసం పనిచేస్తున్న నక్సల్స్ నాయకత్వాన్ని బూటకపు ఎన్కౌంటర్ చేయడం సరైనది కాదని, ఈ ఎన్ కౌంటర్లను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేదావులు ఖండించండి. ఈ ఎన్కౌంటర్ నరరూప రాక్షస నరేంద్ర మోడీ, హిందూ మతోన్మా కేడి అమిత్ షా ప్రకటించినట్లు ఇది ముమ్మాటికీ కగార్ ఆపరేషన్, ఆల్ అవుట్ ఆపరేషన్ ఎన్కౌంటర్ గా స్పష్టమౌతున్నది. ఈ మధ్యకాలంలో 180 పైగా మృతువాత పడ్డారు. చట్ట ప్రకారంగా అరెస్టుచేయడానికి బదులు విచారణ ద్వారా శిక్షించడానికి బదులు చంపి వేయడం చట్ట వ్యతిరే రాజ్యాంగ వ్యతిరేక చర్యక భావిస్తున్నాం. ఈ విధానాన్ని మాను కోవాలని ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నాం. చట్ట వ్యతిరేక చర్యలకు చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప ఇలా రాజ్యం మూకుమ్మడి హత్యాకాండకు పూనుకోవడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు

# ఖాళీగా ఉన్న ఎన్సీ,సి,బి క్వార్టర్స్‌ని ఉద్యోగస్తులకు ఇవ్వాలి: కొత్తగూడెం ఏరియా జిఎంను కోరిన ఐఎన్‌టి యుసి వైస్ ప్రెసిడెంట్



**రుద్రంపూర్ అక్టోబర్ 5 నవభూమి:** సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో గల బి- క్లాస్, ఎన్- సి, సి,క్వార్టర్స్ లను సింగరేణి ఎన్.సి.డబ్ల్యూ, ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని, ఇప్పటికే బి- క్లాస్, ఎన్.సి క్వార్టర్స్ లలో డోర్లు కిటికీ లను దొంగలు తస్కరిస్తున్నారు. ఆవులు, పందులు, పాములు ఇతర జంతువులు క్వార్టర్స్ లలోదూరి ఇబ్బంది పెడుతున్నాయి. పక్కన ఖాళీగా ఉండడం వలన కొన్ని చెట్లు పెరిగి , దోమలు, రకరకాల క్రిములు, ఉండడం వలన ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నవని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారడం జరిగింది. కావున మీరు సహృదయంతో ఖాళీగా ఉన్న బి-క్లాస్, ఎన్. సి, సి టైప్ క్వార్టర్స్ లను సింగరేణి ఉద్యోగులకు ఇప్పించగలరని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా కొత్తగూడెం ఏరియా జి.ఎం సాలెం రాజు కి ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జి ఎం సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా బి ఎన్ సి, సి టైప్ కోటర్స్ లను ఉద్యోగస్తులకు ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**పాల్వంచ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** శ్రీ దేవి శరన్నావరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధి లోని జగన్నాథపురం లో గల పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్శించాయి. ఈ సాంస్కృతి కార్యక్రమాల్లో తెలంగాణ కళాకారుల సంఘం కళాకారులు పాకాల పాటి రోశయ్య పాల్గొని దుర్యోధనునిగా ఏకపాత్రాభినయం చేశారు. అదే విదంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరునిగా రామ్మోహన్ రెడ్డి, నారదునిగా ఎలక్ట్రీషియన్ కాసిం, భక్తునిగా శ్రీపాద సత్యనారాయణ, రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా పాటకు అభినయించిన పాల్వంచ గద్దర్ షేక్ బాషా తదితర కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, తెలంగాణ ఉద్యమ ఫోరం జిల్లా అధ్యక్షులు మంజూరు, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు, ప్రముఖ పూర్ణ హోటల్ అధినేత మంగళగిరి పూర్ణ , గాయకులు గాంధీ, మోహన్, కాల్వ విజయ్, సాయి మౌలా, మేకప్ మెన్ గోవర్ధన్, బండి ఎల్లారావు, నంది వీరభద్రం, పెద్దమ్మ తల్లి దేవాలయం కార్యాలయ సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# వెంకటస్వామికి ఘనంగా నివాళి







**కొత్తగూడెం (భద్రాచలం ) అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** రాజకీయవేత్త, మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని,వెంకటస్వామి రాష్ట్ర రాజకీయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకుని, సామాజిక సంక్షేమానికి అంకితమై సేవ చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శనివారం నాడు ఐసిడిఎ సమావేశం మందిరంలో మాజీ లోక్ సభ సభ్యులు జి వెంకటస్వామి జయంతి సందర్భంగా ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి తన రాజకీయ జీవితం ద్వారా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన గడ్డం వెంకటస్వామి దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడారని, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికి నిలిచేలా ఉంటుందని,పేదలకు న్యాయం జరిగేలా ఆయన చేపట్టిన చర్యలు ఎన్నో జీవితాలకు మార్గదర్శకంగా నిలిచాయని, ఆయన విద్య, ఉద్యోగ రంగాల్లో చేసిన సంస్కరణలు ఇప్పటికీ అమలు చేయబడుతూ, ఎంతో మందికి లాభపడుతున్నాయని అన్నారు.ఆయన మంత్రిగా ఉన్న సమయంలో ప్రజల కష్టసుఖాలను తీర్చేందుకు పాటుపడిన తీరు ప్రజలకు మరపురాని దారి చూపిందని,

ఈ సందర్భంగా, యువత ఆయన ఆశయాలను అనుసరించి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామని. గడ్డం వెంకటస్వామి జీవితం, ఆయన కృషి, స్ఫూర్తి ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ఆయన అన్నారు.

# కొలను హనుమంత్ రెడ్డి చోరువతో బిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా శిథోలావస్థకుచేరడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లెందులో ఘనంగా ప్రారంభమైన ప్రజా వైద్యశాల

- డాక్టర్ హర్ష దంపతుల ధైర్యాన్ని అభినందించిన ఎమ్మెల్యే కోరం
- మీ సేవకు నేనే కాదు, ఇల్లెందు ప్రజలందరి అండదండలు: ఎమ్మెల్యే కోరం
- భారీగా తరలివచ్చిన రాజకీయ, వ్యాపార, విద్య వైద్య రంగాల ప్రముఖులు

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 5 నవభూమి ప్రతినిధి:** డాక్టర్ జి.హర్ష వర్ధన్ (ఎంబిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్), డాక్టర్ టి.రవి తేజశ్వి (ఎంబిబిఎస్, ఎంఎస్, ఈ ఎన్ టి) దంపతుల ఆద్వర్యంలో ఇల్లెందు పాత బస్టాండ్ సెంటర్ లో నెలకొల్పిన ప్రజా వైద్యశాలను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. ఇల్లెందు లాంటి ఏజెన్సీ ఏరియాలో సకల సదుపాయాలతో, అనుభవం కలిగిన వైద్య బృందంతో భారీ ఖర్చుతో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రారంభించడం అంటే ఎంతో ధైర్యం కావాలని, వైద్య రంగం అంటే పూర్తి వ్యాపార దృక్పథం కాకుండా సేవా దృక్పథం కలిగిన డాక్టర్ హర్ష వర్ధన్ దంపతులకు మాత్రమే ఇది సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా పేర్కొన్నారు. గుండాల మండలం ప్రజలు ఖమ్మం వరకు వెళ్ళకుండా ఇల్లెందులోనే వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రజల ప్రాణాలు నిలవడం తో పాటు ఎంతో డబ్బు ఆదా అవుతుందని ఎమ్మెల్యే కోరం పేర్కొన్నారు. ఈ ప్రజా వైద్యశాల పది కాలాల పాటు ఇల్లెందు ఏరియా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే గా తానే కాదు, ఇల్లెందు ప్రజలందరి అండదండలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే కోరం ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రధాన వైద్యశాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించగా ఆసుపత్రి లోని వివిధ విభాగాలను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పీ చంద్రభాను, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, డాక్టర్ హర్ష వర్ధన్ దంపతుల తల్లి తండ్రులు, అయితా శ్రావణ్ తల్లి తండ్రులు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పీ చంద్రభాను లతో పాటు హాజరైన ప్రముఖులు అందరినీ డాక్టర్ హర్ష వర్ధన్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఇంత మంచి పెద్ద ప్రజా వైద్యశాలను ప్రారంభోత్సవానికి పట్టణంలోని రాజకీయ, వ్యాపార, విద్య, వైద్య రంగాల ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రారంభించిన ప్రముఖులతో పాటు డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి.రవి బాబు, వైస్ చైర్మన్ జానీ పాషా, బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు దిండిగాల రాజేందర్, సిఐ బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్లు ఆజాం, వారా రవి, వీణా వాసు, సామాల మాధవి రవితేజ, బిఆర్ఎస్ నాయకులు పులిగళ్ళ మాధవరావు, బిజెపి నాయకులు నాళ్ళ సోమ సుందర్, సిపిఐ నాయకులు ఏపూరి బ్రహ్మం, సారయ్య, శంకర్, టిడిపి నాయకులు ముద్రగడ వంశీ, న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, డాక్టర్ పట్టాభి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ మోతీలాల్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, స్వాతంత్ర సమరయోధులు చాగంటి కృష్ణమూర్తి, విద్యా సంస్థల యజమానులు ఎంసీ నాగిరెడ్డి, అర్వపల్లి రాధాకృష్ణ, నామా సుధాకర్, తుమ్మలపల్లి ప్రసాద్, పట్టణంలోని వ్యాపార సంస్థల యజమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన ప్రతి ఒక్కరినీ ప్రజా వైద్యశాల యాజమాన్యం సాధారంగా స్వాగతం పలికారు.


















# దసరా పండుగ సెలవులకు ప్రజలు జర పైలం

## జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న ఎస్సై రాణా ప్రతాప్



**జూలురుపాడు,అక్టోబర్ 05 ( నవభూమి ప్రతినిధి)–** దసరా పండగ ను పురస్కరించుకొని పాఠశాలలు, కళాశాలలు కు ప్రభుత్వం 15 రోజులు సెలవులు ప్రకటించారు. ఈ సమయంలో కొన్ని కుటుంబాలు రక రకాలైన ప్రయాణాలు ప్లాన్ చేసుకొని ఊర్లకు వెళుతుంటారు. ఈ సందర్భంలో అలకిడి లేని తాళం వేసి ఉన్న ఒంటరి ఇళ్లను లక్ష్యం చేసికొని దొంగలు తమ హస్త లాఘవం ప్రదర్శించి సొమ్ముల లూటీ కి పాల్పడుతుంటారు. ఈ సమయంలో దొంగతనాలు జరగకుండా ఆస్తులు కాపాడుకోవడంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ రాణా ప్రతాప్ సూచనలు జారీ చేశారు. విలువైన ఆభరణాలు,నగదు ను బ్యాంక్ లాకర్లలో లేదా రహస్య ప్రదేశాల్లో భద్రపరచండి. సెక్యూరిటీ అలారం లేదా మోషన్ సెన్సర్‌లను ఏర్పాటు చేసుకోవాలి. సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు ఉపయోగించండి. ఊరికి వెళ్లేముందు పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి. ఆయా ప్రదేశాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వండి. వాహనాలను ఇంటి ఆవరణంలోనే భద్రంగా పార్కు చేయండి. నమ్మకమైన వాచ్ మెన్‌లను మాత్రమే నియమించుకోండి. సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలించండి. ఇంటి ముందు చెత్త, పేపర్లు జమ కాకుండా చూసుకోండి. ఇంటిలో కర్టెన్స్, లైట్లు ఉపయోగించండి, పక్కవారికి గమనించమని చెప్పండి. ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచండి. సామాన్య ప్రదేశాల్లో తాళాలు ఉంచకుండా రహస్య ప్రదేశాల్లో ఉంచండి. బంగారం ధరించి బయటకు వెళ్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోండి. బయటకు వెళ్ళే విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దు. అత్యవసర సమయాల లో 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ 8712682041 నెంబర్ కు సమాచారం అందించాలని తెలియజేస్తున్నారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5 :(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ హనుమాన్ మందిరంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , బిజెపి నాయకులు జెకె శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అసోసియేషన్ కమిటీ సభ్యులు బస్తీ వాసులు పాల్గొన్నారు

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం

**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన చిలుక మధుసూదన్ రెడ్డి ని, వైస్ చైర్మన్ భాస్కరాచారి ని, ఇతర డైరెక్టర్లు అందరికి ఆయన శు భాకాంక్షలు తెలిపారు

# చెక్ బౌన్స్ కేసులో వ్యక్తి అరెస్ట్

## జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన పోలీసులు

**రాజేంద్రనగర్ అక్టోబర్ 05 (నవభూమి)** చెక్ బౌన్స్ కేసులో వ్యక్తిని అరెస్టు చేసి పోలీసులు జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన సంఘటన వెలుగుచూసింది. హైదరాబాద్ లో నిచినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు జిల్లాకు చెందిన కర్లపాలెం గ్రామానికి చెందిన మెస్సర్స్ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ప్రొప్రయిటర్ గొల్లపూడి పున్నారావు పై హైదరాబాద్ లోని ని కూకట్పల్లి కోర్టులో క్రిమినల్ దావా చెక్ బౌన్స్ కేసు వేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు గొల్లపూడి పున్నారావు కోర్టుకు హాజరు కానందున నాన్ బైలబుల్ వారెంట్ జారీ చేశారని తెలిపారు. హైదరాబాద్ పోలీసులు సెప్టెంబర్ నెల 28వ తేదీన గుంటూరు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకొని 29వ తేదీన హైదరాబాద్లోని కూకట్పల్లి కోర్టులో హాజరుపరచగా కోర్టు నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# నగరం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- దొరైకాలనీలో మౌళిక వసతుల కల్పనకు కోటి రూపాయలు మంజూరు
- ఖమ్మం పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- 58వ డివిజన్‌లో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**ఖమ్మం నవభూమి బ్యూరో, అక్టోబర్ 05:** ఖమ్మం పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని, ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం రాపర్తి నగర్ 58వ డివిజన్ లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు రూ. కోటి 10 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి 58వ డివిజన్ పెద్ద డివిజన్ అని, కొత్త కాలనీలు, ఇంటి నిర్మాణాలు వస్తున్నందున అవసరమైన రోడ్డు, డ్రైన్, మొదలగు మౌళిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. దొరైకాలనీలో మౌళిక వసతుల కల్పన కోసం కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామని, వీటిని స్థానిక అవసరాలకు వినియోగించాలని మంత్రి సూచించారు. ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లో ముందు పనులు చేయాలని మంత్రి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చూడాలని, ప్రస్తుతం వేసే రోడ్లు, డ్రైయిన్లు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో మురికి నీరు వచ్చి, దోమలు, పందులు ఉండటం వల్ల జబ్బులు వస్తాయని అన్నారు. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి భూమి లెవెలింగ్ చేసి, నీరు నిలవకుండా చూడాలని, అక్కడ చెత్త లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందని, ఖాళీ స్థలాల్లో మురికి తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, సదరు స్థలం ఓనర్లతో శుభ్రం చేయించాలని అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగి, ప్రజలు ఆశించినప్పుడు మాత్రమే రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో లినగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ,లి అభివృద్ధికి మారు పేరు తుమ్మల అని, ఖమ్మంలో ఎక్కడ ఏం చేయాలో సంపూర్ణ అవగాహన ఉన్న నాయకులని అన్నారు. వంద మందికి ఉపయోగపడే పనులను మంత్రి తప్పనిసరిగా చేస్తారని అన్నారు. డ్రైయిన్ పనులపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, మిగిలిన రోడ్డు, డ్రైయిన్ పనులు చేపడతామని, ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఖమ్మం పట్టణాన్ని పచ్చదనంగా, పరిశుభ్రంగా, ప్రశాంతంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద వచ్చిన రూ. 100 కోట్ల అభివృద్ధి నిధుల్లో 58వ డివిజన్ పనులకు రూ. కోటి 10 లక్షలు మంజూరు అయ్యాయని, వర్క్ ఆర్డర్ ఇచ్చామని, 2 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, 2 నెలల కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో 58వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, 75 శాతం రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు, 80 శాతం పైగా పెండింగ్ ఉన్న డ్రైయిన్ పనులు పూర్తి చేసేందుకు మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళీ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సీహెచ్. స్వామి, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 05, (నవభూమి ప్రతినిధి) :** బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ భవన్ లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, తోటి కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ బతుకమ్మ ఇంత గొప్పగా ఆడుతున్నారంటే దానికి కారణం కల్వకుంట్ల కవిత అని అన్నారు. ఉద్యమం అప్పటి నుంచి కూడా ఈ బతుకమ్మని తెలంగాణలో కాకుండా ప్రపంచ స్థాయిలో తీసుకపోవడంలో కవిత కే సాధ్యమైందన్నారు. కొన్ని పరిస్థితుల వలన ఆరోగ్యం సరిగా లేక వేడుక రాలేక పోయినందుకు



మేమందరం కూడా ఎంతో బాధ పడుతున్నామన్నారు. రాబోయే బతుకమ్మ వేడుకలలో ఆరోగ్యం సహకరించి పాల్గొంటారని ఆశిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి, స్వప్న, శైలజ, అనిత తదితరులు పాల్గొన్నారు.